# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 299 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం ● 09, మే 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## నా యువ మిత్రుడిని కలిశా

**- మోదీ ట్వీట్**



లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజీ షెడ్యూల్‌తో ప్రచారంలో దిగిన ప్రధాని నరేంద్ర మోదీ ఓ చిన్నారితో సరదాగా గడిపారు. వరంగల్ లో ప్రచార ర్యాలీకి వెళ్తున్న ఆయన లక్ష్మీపురం గ్రామం వద్ద ఓ చిన్నపిల్లాడిని ఎత్తుకుని తన కారులో ఆడించారు. దీంతో అక్కడివారు ప్రధాని ఔదార్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించి ఆనందించారు. ఆ ఫొటోను ప్రధాని తన ట్విటర్ లో పోస్ట్ చేశారు. దానికి 'నా యువ మిత్రుడిని కలిశా' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.మోదీ ట్వీట్ నెటిజన్లను విశేషంగా ఆకర్షించింది.

## 6 అడుగుల బుల్లెట్ మోదీ కావాలా?...

# దొంగల ముఠానేత రాహుల్ కావాలా?

**'మేడ్ ఇన్ భారత్' మోదీ కావాలా? మేడ్ ఇన్ ఇటలీ సోనియా మైనో, రౌల్ విన్సీ కావాలా?**

**మేడ్ ఇన్ ఇండియా బీజేపీ కావాలా? మేడ్ ఇన్ బ్రిటీష్ కాంగ్రెస్ కావాలా?**

**దేశాన్ని భ్రష్టుపట్టించిన కాంగ్రెస్‌ను మెడలుపట్టి గద్దె దించిన జగమొండి మోదీ**

**6 గ్యారంటీలను అమలు చేయలేని గాడిద గుడ్డు సర్కార్ కాంగ్రెస్‌దే**

**కాశీనుండి దక్షిణకాశీ విచ్చేసిన తొలి ప్రధాని మోదీ ఆ విశ్వేశ్వరుడి ప్రతిరూపమే**

**మోదీతోనే భారత్ 'హాయ్...రామ్' సాధ్యం...**

**బండి సంజయ్ ప్రసంగానికి ఉర్రూతలూగిన వేములవాడ జనసభ**

**ప్రధాని సాక్షిగా కాంగ్రెస్‌పై పంచ్‌ల వర్షం కురిపించిన బండి సంజయ్**

**బండి సంజయ్ పంచ్ లకు ఈలలు, చప్పట్లతో మారుమోగిన వేములవాడ జనసభ**

**మోదీ పేరును ప్రస్తావించినప్పుడల్లా ఈలలతో హర్షధ్వానాలు పలికిన జనం**



**వేములవాడ (నమస్తే ఉదయం):**
'వేములవాడ జన సభ' సాక్షిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పై పంచ్ ల వర్షం కురిపించారు. కాశీనుండి దక్షిణకాశీకి వచ్చిన తొలి ప్రధాని నరేంద్ర మోదీని కాశీవిశ్వేశ్వర ప్రతిరూపంగా అభివర్ణిస్తూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 6 అడుగుల బుల్లెట్ మోదీ కావాలా? దొంగల ముఠా బ్యాచ్ కాంగ్రెస్, రాహుల్ కావాలా? ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ను గద్దె దించి మెడలు పట్టి గెంటేసిన జగ మొండి నరేంద్రమోదీ అని వ్యాఖ్యానించారు. "పక్కా లోకల్ మోదీ, మేడ్ ఇన్ భారత్ బీజేపీ.... నాన్ లోకల్ సోనియాగాంధీ... మేడ్ ఇన్ బ్రిటీష్ పార్టీ కాంగ్రెస్..ఎవరు పక్షాన నిలుస్తారో ఆలోచించుకోవాలి"అని కోరారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి వేములవాడకు విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన 'వేములవాడ జనసభ'లో బండి సంజయ్ కాంగ్రెస్‌పై పంచ్‌ల వర్షం కురిపించారు. మోదీ గొప్పతనాన్ని వివరిస్తూ ఆరడుగుల బుల్లెట్‌గా అభివర్ణించారు. బండి సంజయ్ పంచ్ లకు వేములవాడ జన సభ ఉర్రూతలూగింది. సంజయ్ విసిరే ప్రతి పంచ్‌కు అడుగడుగునా ఈలల, చప్పట్లు, కేరింతలతో జనం మిగతా.. 2లో



# ఉత్తరాది రైతులు మోడీ మెడలు వంచారు

**అలాగే మన రైతులు కూడా బిజెపికి బుద్ది చెప్పాలి**

**పసుపు బోర్డు పేరుతో అర్వింద్ అబద్దాలు ఆడారు**

**పదేపదే అబద్దాలు చెప్పడంలో మోడీ దిట్ట**

**రాముడి పేరుతో రాజకీయాలు సహించేది లేదు**

**ఆర్మూర్ కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

**ఆర్మూర్,మే8 (నమస్తే ఉదయం):**
పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్.. ఆర్మూర్ రైతులు అదేబాటలో నడవాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో భాజపా, భారాసపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను ఆ తర్వాత కవిత మరిచారని విమర్శించారు. పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారన్నారు. 2019లో రాజ్‌నాథ్‌సింగ్‌ను తీసుకొచ్చి పసుపు బోర్డుపై ప్రకటన చేయించిన అర్వింద్, ఇప్పుడు మోదీని తీసుకొచ్చి మళ్లీ అదే మాట చెప్పించారని ఎద్దేవా చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా మోదీ ఇలాగే హామీ ఇచ్చి కాలయాపన చేస్తారా అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఆర్మూర్‌ను అభివృద్ధిపథంలో మిగతా.. 2లో



## ఓవర్సీస్ చైర్మన్ శ్యామ్‌పిట్రోడా రాజీనామా

**వెంటనే ఆమోదించిన మల్లికార్జున ఖర్గే**

**వివాదాస్పద వ్యాఖ్యలతో చేటు తెచ్చిన పిట్రోడా**

**న్యూఢిల్లీ,మే8 (నమస్తే ఉదయం):**
ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ ఓవర్సీస్ ఛైర్మన్ శామ్‌పిట్రోడా తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవల కాలంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయనే స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల వారసత్వ పన్నుపై ఆయన చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. అవి మరువక ముందే తాజాగా జాతి వివక్ష వ్యాఖ్యలు చేయడంపై దుమారం రేగింది. భారత్‌లోని భిన్నత్వం గురించి పిట్రోడా మాట్లాడుతూ జాతి వివక్ష వ్యాఖ్యలకు పాల్పడ్డారు. 'తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమవాసులు అరబ్బులుగా.. ఉత్తరాది వాళ్లు శ్వేత జాతీయులుగా.. దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా' కన్పిస్తారని అన్నారు. మిగతా.. 2లో




## 11న ముగియనున్న ఎన్నికల ప్రచారం

**సాయంత్రం నుంచి మద్యం షాపుల మూసివేత**

**హైదరాబాద్,మే8 (నమస్తే ఉదయం):**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. తిరిగి మంగళవారం మిగతా.. 2లో

## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

- **బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే**
- **పార్లమెంటులో ఒక్కసీటు కూడా రాదు**
- **మోడీ మరోమారు గెలిస్తే..ఇక నిరంకుశ పాలనే**
- **మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,మే8 (నమస్తే ఉదయం):**
వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్లోఓ నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్



యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. మిగతా.. 2లో




రాజాస్థానీ ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ

## తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు

**- రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ**

**రాజేంద్రనగర్, మే8(నమస్తే ఉదయం):**
పార్లమెంటు కు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గగన్ పహాడ్ సెలబ్రిటి కన్వేన్షన్ లో చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసి సమ్మేళన్' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెల్చుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజస్థాన్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలతో ఇవాళ దేశం సుభిక్షంగా ఉందని సీఎం భజన్ లాల్ శర్మ చెప్పారు. మోడీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలతో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు.

**హైదరాబాద్ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి :**

హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి మిగతా.. 2లో

## భారీ వర్షంతో బాచుపల్లిలో విషాదం

**గోడకూలిన ఘటనలో ఏడుగురు మృతి**

**ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**

**హైదరాబాద్,మే8 (నమస్తే ఉదయం):**
హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. గోడకూలి ఏడుగురు కూలీలు మృతిచెందారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలింది. రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఏడు మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులను



తిరుపతిరావు (20), శంకర్ (22), రాజు (25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్ష (4), ఖుషిగా గుర్తించారు. బాచుపల్లిలో గోడకూలిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షంతో ఒక్కసారిగా గోడ కూలినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకురావడం కలకలం రేపింది. బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వద్ద ఈ మృతదేహాలను గుర్తించారు. బేగంపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.



## అరచేతిలో వైకుంఠం చూపి

# మోసం చేసిన కాంగ్రెస్

- **మహిళలకు బస్సు ప్రయాణం తప్ప ఒక్క హామీనెరవేరలే**
- **రైతులను, యువకులను.. అందర్నీ వంచించిన పార్టీ**
- **ఐదు నెలల్లోనే రాష్ట్రం ఆగమాగం అయ్యింది**
- **రైతుబంధు కూడా అందరికీ ఇవ్వరని అంటున్నారు**
- **మోడీతో వీసమెత్తు ప్రయోజనం జరగలేదు**
- **మనగళం పార్లమెంట్‌లో వినబడాలంటే బిఆర్ఎస్ గెలవాలి**
- **వెంకట్రామి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **నర్సాపూర్ కార్నర్ మీటింగ్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**

**మెదక్,మే8 (నమస్తే ఉదయం):**
అరచేతిలో వైకుంఠం చూపించి.. మనల్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని తెలిపారు. రైతులను, యువకులను.. అందర్నీ కాంగ్రెస్ పార్టీ వంచించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిందని.. ఒక్క ఉచిత బస్సు మినహా ఏది కూడా నెరవేర్చలేదని మండి పడ్డారు. మిగతా.. 2లో

# అరచేతిలో వైకుంఠం చూపి మోసం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

గత 15 రోజులుగా దిగ్విజయంగా కొనసాగుతున్న కేసీఆర్ బస్సు యాత్ర బుధవారం నాడు మెదక్ పార్లమెంటు పరిధిలోని నర్సాపూర్ చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఐదు నెలల్లోనే రాష్ట్రం ఇంత ఆగమాగం ఎందుకయ్యిందని ప్రశ్నించారు. రైతుబంధు కూడా రేపు రేపు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తారంట.. పొలం దున్నినోళ్లకే ఇస్తారంట అని కేసీఆర్ అన్నారు. ఇంతకుముందు అట్ల వచ్చిందా? ఇంతకుముందు అందరికి వచ్చింది కదా? అని ప్రశ్నినంచారు. రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇయ్యాలి.. కానీ కోతలు అయినయ్.. కల్లాలు అయినయ్ ఇప్పుడు రైతుబంధు వేస్తామని అంటారు. ఇంతకంటే జోక్ ఏమైనా ఉంటదా? అని అడిగారు. తల, తోక లేకుండా ఈ ప్రభుత్వం అనేక రకాలుగా తెలంగాణను నష్టపరుస్తుందని మండిపడ్డారు. కరెంటు కోతల కారణంగా హైదరాబాద్‌లో పరిశ్రమలు వెళ్లిపోయే, ఐటీ దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్ల కోసం కోమటిబండ నుంచి నర్సాపూర్‌కు ప్రత్యేక లైన్ వేయించినా.. కాళేశ్వరం ప్రాజెక్టుతో నర్సాపూర్ లింక్ కావాలని.. శంకరంపేట నుంచి కాల్వలు తవ్వుతున్నారు.. మల్లన్నసాగర్ నుంచి ఒక్కసారి నీళ్లు రావడం మొదలైతే.. నర్సాపూర్ బంగారు తునక అవుతుంది.. దాన్ని ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తదనే నమ్మకం లేదు. ఆ కాల్వ పూర్తి కావాలి.. మల్లన్న సాగర్ నుంచి బ్రహ్మాండంగా నీళ్లు రావాలంటే ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలవాలి.' కేసీఆర్ తెలిపారు. మనందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్లు ఇచ్చేలా లేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ఇంకా నెరవేరుస్తదనే ఆశ లేదని అన్నారు. నర్సాపూర్‌ను కేసీఆర్ ఎన్ని రకాలుగా అభివృద్ధి చేసిండో మీ అందరికీ తెలుసని అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి 25 కోట్లు ఇచ్చిన.. వాటిని కూడా వాపస్ తీసుకెళ్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి డబ్బులు ఇచ్చినం.. వాటిని కూడా వాపస్ తీసుకెళ్తున్నారని చెప్పారు. కొల్చారం మండలంలో మల్లినాథ సూరి పేరు మీద యూనివర్సిటీని పెడదామని అనుకున్నాం.. దాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసేలా లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హల్దీవాగు మీద, మంజీరా నది మీద 10 చెక్‌డ్యామ్‌లు కట్టాం.. దాని ద్వారా పంటలు పండించుకున్నాం.. దాన్నంతా దెబ్బ తీసే పరిస్థితులు వస్తున్నాయని పేర్కొన్నారు. అంటే సాగు నీరు రాదు.. తాగునీరు రావు.. కరెంటు రాదు.. సంక్షేమం లేదు. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి దానికి ఏదో కొండి పెట్టడం, తొండి పెట్టడం, అబద్దాలు చెప్పడం చేస్తుందని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవాలని, మెదక్ ఎంపి అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎజెండాలో పేదల గోసలు, రైతుల బాధలుండవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. నర్సాపూర్ రోడ్‌షోలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నరేంద్ర మోదీ పార్టీతో ఏమన్నా పైసా లాభమైనా ఉన్నదా? సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ ఏమైనా అయ్యిందా? మోదీ పాలనో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రూ.84కి పడిపోయింది. ఏ ప్రధానమంత్రి కాలంలో దిగజారనంత దిగజారిపోయింది. పెట్టుబడులు పోయాయి.

పరిశ్రమలు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డునపడుతున్నరు. ఎల్ఐసీని ముంచే ప్రయత్నం చేస్తున్నరు. పబ్లిక్ సెక్టార్ అంతా ప్రైవేటీకరణ చేస్తున్నరు' అంటూ మండిపడ్డారు. మోదీ ఎజండాలో పేదల బాధలు, గోసలుండయ్. రైతుల బాధలుండవు. ఢిల్లీలో రైతులు ధర్నా చేస్తే.. 750 మంది రైతులను చంపిన వ్యక్తి నరేంద్ర మోదీ. మళ్లీ యూపీ ఎన్నికలు వస్తే సారీ చెప్పి.. మాఫీ చెప్పి వేడుకున్న వ్యక్తి మోదీ. ముఖ్యంగా యువకులు, విద్యా?ర్థులు, మేధావులు, ఆలోచనపరులతో నా మనవి. ఈ రాష్ట్రం, ఈ దేశం మనది. భవిష్యత్ మనది. దయచేసి ఆలోచించి ఓటు వేయండి. ఓ ఒరవడిలో కొట్టుకుపోయి ఓటు వేయడం కాదు. మనకు న్యాయం జరిగాలి. నర్సాపూర్‌లో లంబాడాలు ఎక్కువగా ఉన్నరు. నేను 58 సంవత్సరాలు మొత్తుకుంటే.. ఏ ముఖ్యమంత్రి లంబాడి తండాలను గ్రామ పంచాయతీలు చేయలేదు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిందే కేసీఆర్. మీకు డైరెక్ట్‌గా నిధులు పంపిందే కేసీఆర్. గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు పెట్టిందే కేసీఆర్. ఇవన్నీ ఉన్నయ్. టీఎస్‌పీఎస్సీలో గ్రూప్‌-1 పరీక్షలు జరుగుతున్నయ్. పరీక్షల సమయంలో హైకోర్టు ప్రభుత్వాన్ని అడిగింది. పదిశాతం రిజర్వేషన్లు విరుద్ధంగా ఉందని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం చాలా బలంగా వాదించాలి కదా? కొట్లాడాలి కదా? అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం రిపోర్ట్ తెప్పించి.. కమిటీ వేసి చేసిందాన్ని నిలబెట్టాలి కదా? ఇవాళ మనం లేము. వాళ్లు మాట్లాడే పరిస్థితుల్లో లేరు' అన్నారు. మన పదిశాతం రిజర్వేషన్ మనది మనకే ఉండాలన్నా.. పార్లమెంట్‌కి వెంకట్రామిరెడ్డి వెళ్లాలి. మన తరఫున వాదించాలి. గిరిజనులకు పోడు భూములు ఇచ్చాం. పోడు భూములకు రైతుబంధు పడ్డదా? బీఆర్ఎస్ ఉన్నప్పుడు వచ్చింది.. బీమా కూడా చేశాం. ఇప్పుడు రైతుబంధు ఎవరికీ లేదు. సమాజంలో ఏ ఒక్క వర్గం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం లేదు. అందరం ఏకమై తెలంగాణను కాపాడుకోవాలి. కృష్ణా, గోదావరి నీళ్లను నరేంద్ర మోదీ తమిళనాడుకు తీసుకుపోతా అంటున్నడు. దాన్ని కాపాడాలన్నా.. తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలన్నా ఖచ్చితంగా బీఆర్ఎస్ ఎంపీలుంటేనే పార్లమెంట్‌లో పులిబిడ్డల్లా కొట్లాడుతరు. ఆ నాడు తెలంగాణ కోసం ఎలాగైతే కొట్లాడినమో.. అట్ల కొట్లాడుతరు. అలా హక్కులు ఉంటయ్. ఆల్రెడి నాకు రిపోర్ట్ ఉంది.

వెంకట్రామిరెడ్డి తెలంగాణ మొత్తం మీదనే అతిఎక్కువ మెజారిటీతో గెలిస్తున్నడు మీ దీవెనలతోని. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి కనీసం 40వేల-50వేల మెజారిటీని తీసుకురావాలని కోరుతున్నానన్నారు.

## ఓవర్సీస్ చైర్మన్ శ్యామ్‌పిట్రోడా రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

ఈ వ్యాఖ్యలపై భాజపా నేతలు మండిపడుతున్నారు. వారసత్వ పన్నుపై.. ఇటీవల కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం పిట్రోడా వారసత్వ పన్నుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని ప్రకారం.. ఒక వ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే.. ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55 శాతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం. ఇది న్యాయంగానే ఉందని అన్నారు. రామమందిరంపై 2023 జూన్‌లో ఆయన రామ మందిరంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

భారత్ ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, విద్య, ఆరోగ్య సమస్యలను దేవాలయాలు పరిష్కరించలేవని అన్నారు. దేశవ్యాప్తంగా రామాలయం ప్రారంభోత్సవం కోసం ఎదురుచూసిన వేళ ఈ వ్యాఖ్యలపై భాజపా మండిపడింది. 1984లో చోటు చేసుకున్న సిక్కు వ్యతిరేక అల్లర్లకు అనుకూలంగా 2019 మేలో పిట్రోడా అనుచిత వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్నారు.

పుల్వామా ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్ భూభాగంలోని బాలాకోట్‌పై వైమానిక దాడులు జరిపి ముష్కరులకు ముచ్చెమటలు పట్టించిన విషయం తెలిసిందే. భారత వైమానిక దాడుల సామర్థ్యంపై ఆయన అనుమానం వ్యక్తంచేస్తూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద దుమారమే రేపాయి. సైన్యాన్ని కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయంటూ పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. భారత రాజ్యాంగ రూపకల్పనలో బీఆర్ అంబేద్కర్ కంటే.. భారత తొలి ప్రధాని నెహ్రూ పాత్రే ఎక్కువంటూ పిట్రోడా పెట్టిన సోషల్ మీడియా పోస్టు తీవ్ర వివాదానికి దారితీసింది.పిట్రోడా చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు లోక్‌సభ ఎన్నికల వేళ భాజపాకు అస్త్రాలుగా మారుతున్నాయి.

ఇటీవల వారసత్వ పన్నుపై ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా మండిపడింది. ప్రజలు చెమటోడ్చి సంపాదించిన సొమ్మును కాంగ్రెస్ నేతలు లాక్కోవాలనుకుంటున్నారని విమర్శించింది. ఇక పిట్రోడా చేసిన తాజా వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని.. శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని ప్రధాని హెచ్చరించారు. మరోవైపు పిట్రోడా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నష్ట నివారణ చర్యలకు దిగింది. ఆయన వ్యాఖ్యలు వ్యక్తిగతమని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు.. సచ్చేది లేదని మంత్రి అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో చాలా కీలకమన్నారు. రాముడి పేరు మీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధానిగా ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని మోడీకి పట్టిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ꠲రెయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో భారీ మోసం జరుగుతుందని చెప్పారు. అంబానీ, అదానీ చేతుల్లోనే దేశ సంపద ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. మన దేశంలోనూ రష్యా, చైనా తరహా పాలన వస్తుందని సంచలన ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి వాళ్లే పాలకులుగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 కోట్ల మంది ముస్లింల రిజర్వేషన్లు తీసేస్తామని ఎలా అంటారని బీజేపీకి కౌంటర్ వేశారు. వాళ్లంతా రోడ్ల మీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిపోయిందని.. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ లక్ష్యం 15 స్థానాల్లో విజయం సాధించడమని, అయితే 14 స్థానాల్లో గెలుస్తామన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. జూన్ 5 తరువాత దేశంలో చాలా మార్పులు వస్తాయన్నారు.

## 6 అడుగుల బుల్లెట్ మోదీ కావాలా?...
## దొంగల ముఠానేత రాహుల్ కావాలా?

మొదటిపేజీ తరువాయి..

హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని హైలైట్స్...

కాశీ విశ్వేశ్వరుడి ప్రతిరూపమే నరేంద్రమోదీ. దేశ చరిత్రలో తొలిసారి దక్షిణకాశీకి విచ్చేసిన నాయకుడు మోదీ మాత్రమే. మోదీ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే కుట్రను కాంగ్రెస్ చేస్తోంది. నరేంద్ర మోదీకి ఆస్తిపాస్తులు... బ్యాంకు బ్యాలెన్స్ లేవు. ప్రధాని పదవి వద్దనుకుంటే జబ్బకు సంచి వేసుకుని పోయే మహనీయుడు మోదీ.

నా మోదీని కించపరుస్తున్న కాంగ్రెస్ నేతలారా...ఖబడ్దార్. నా మోదీ మొండిమొలోడు కాదు... ఈ దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ను మెడలు పట్టి బయటకు గెంటేసిన జగమొండి నా మోదీ. 370 ఆర్టికల్ ను రద్దు చేసి ఏక్ దేశ్ మే దో విధాన్...దో ప్రధాన్...దో నిషాన్ నహీ చలేగా అంటూ నినదించిన నా శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను అమలు చేసి వేలాది మంది బలిదానాలకు సార్ధకత చేకూర్చిన జగమొండి నా మోదీ. ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసి.. ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించిన జగమొండి మోదీ.

హిందువుల 5 వందల ఏళ్ల నాటి కల అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యాన్ని స్వహస్తాలతో నెరవేర్చిన జగమొండి నా మోదీ. కరోనా వ్యాక్సిన్ అందించి 140 కోట్ల మంది ప్రజలకు ప్రాణాలను కాపాడిన జగమొండి నా మోదీ. మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని 6 వేల కోట్లకుపైగా వెచ్చించి తెరిపించిన జగమొండి నా నరేంద్రమోదీ. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించిన జగమొండి నా మోదీ

లిబీజేపీ గెలిస్తేనే ఈ దేశం హాయ్.. రామ్ (HI..RAM) అవుతుంది. హాయ్..రామ్ అంటే తెలుసా.... H అంటే హైవేస్, I అంటే ఇంటర్నెట్, R అంటే రైల్వేస్, A అంటే ఎయిర్వేస్. M మోరల్ సపోర్ట్...మన మోదీ.. ఇవన్నీ అభివృద్ధి అయితేనే దేశం నెంబర్ వన్ అయ్యేది.


నరేంద్ర మోదీ 'మేడ్ ఇన్ భారత్'... మరి సోనియా మైనో, రాల్ విన్సీ ఎవరు? ...మేడ్ ఇన్ ఇటలీ. మా భారతీయ జనతా పార్టీ మేడ్ ఇన్ ఇండియా... మీ కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది మేడ్ ఇన్ బ్రిటీష్. నా మోదీ పక్కా లోకల్. మరి సోనియా ఎక్కడి నుండి వచ్చిందో కాంగ్రెస్ చెప్పాలే. పక్కా లోకల్ మోడీ కావాలా? నాన్ లోకల్ రాహుల్ విన్సీ, సోనియా మైనో కావాల్నా..?. మేడ్ ఇన్ భారత్ పార్టీ కావాల్నా?? మేడ్ ఇన్ బ్రిటన్ పార్టీ కావాల్నా?

6 గ్యారంటీలను అడిగితే కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డు చూపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పెద్ద గాడిద గుడ్డు. 6 గ్యారంటీల అమలును చేయమంటే ఇచ్చింది గాడిద గుడ్డు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయాలని అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. వరికి రూ.500ల బోనస్, తాలు, తరుగుతో పనిలేకుండా వడ్లు కొనమని అడిగితే మన చేతికి ఇచ్చింది గాడిద గుడ్డు. రైతులు, కౌలు రైతులకు 15వేలు, రైతు కూలీలకు 12 వేలు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు.విద్యార్థులకు రూ.5లక్షల కార్డు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. వృద్దులకు, నిరుద్యోగ భృతి రూ.4 వేల పెన్షన్ అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. మహిళలకు 2,500లు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. అసలు కాంగ్రెస్ మ్యానిఫెస్టోనే పెద్ద గాడిద గుడ్డు.ఆ పార్టీ గుర్తు హస్తం కాదు... గాడిద గుడ్డు మాత్రమేఅరడుగుల బుల్లెట్ మన నరేంద్ర మోడీ. ఆరు గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ చోర్ బ్యాచ్. అరడుగుల బుల్లెట్ మోదీ కావాలా?? లేక చోర్ బ్యాచ్ కాంగ్రెస్ కావాలా?. మోదీ ఏ పని చేపట్టినా వాళ్ల అమ్మ ఆశీస్సులు తీసుకుని బయటకువస్తారు. ఇప్పుడు వారికి అమ్మ లేరు. మనమంతా మోదీ పక్షాన ఉంటూ ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేసుకుందాం.

## ప్రారంభమైన 67వ మొక్కజొన్న పరిశోధనా కేంద్రాల వార్షిక ప్రణాళిక సమావేశం

**రాజేంద్రనగర్, మే8(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్, హైదరాబాద్, భారత మొక్కజొన్న పరిశోదన సంస్థ, లుధియానా వారు సంయుక్తంగా లి67వ మొక్కజొన్న పరిశోదన కేంద్రాల వార్షిక సమావేశం రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం ప్రారంభమైంది. మూడు రోజులు జరిగే ఈ సమావేశంలో భారత దేశంలోని వివిధ మొక్కజొన్న పరిశోదన సంస్థలలో పనిచేసే శాస్త్రవేతలు గత సంవత్సరం చేపట్టిన పరిశోదన ఫలితాలు, భవిష్యత్తులో చెప్పట్టవలసిన పరిశోదనల ప్రణాళికలపై డాక్టర్ పి. రఘు రామి రెడ్డి (పరిశోదన సంచాలకులు), డాక్టర్ ఎస్.కె.ప్రధన్ (ఎ.డి.జి), డాక్టర్ సైందాస్ (సీనియర్ మొక్కజొన్న బ్రీడర్ ) డాక్టర్ హెచ్. ఎస్. జాట్ ( డైరెక్టర్, ఐ. ఐ. యం. ఆర్ ) చర్చించారు.

ఈ కార్యక్రమంలో భారత వ్యవసాయ పరిశోదన మండలి అధికారులు, 32 పరిశోదన సంస్థల నుండి 140 మంది అఖిల భారత మొక్కజొన్న శాస్త్రవేతలు, 120 మంది ప్రైవేట్ సంస్థల అధిపతులు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నత అధికారులు పాల్గొన్నారు.






## తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రవాసి సమ్మేళన్'లో భాగంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం తరలి వచ్చిన రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంస్కృతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలోనూ వారి పాత్ర ఉందన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవాళ గ్రామ గ్రామానికి చేరాయని, వాటిని ప్రత్యక్షంగా అందుకుంటున్న లక్షలాది మంది ప్రజలు నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు , చీఫ్ విప్ నారాయణ్ లాల్ పంచారియా, రాజస్థాన్ లోని అహోర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహి, చేవెళ్ల పార్లమెంట్ కు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు బొక్క నర్సింహ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్, టి. అంజన్ కుమార్ గౌడ్, వై శ్రీధర్, ఎన్. మల్లారెడ్డి, జోగి రవి, పి. మల్లేష్ యాదవ్, వి. శ్రీనివాస్ తో పాటు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 11న ముగియనున్న ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఉదయం మద్యం షాపులు తెరుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇకపోతే ఎన్నికల ప్రచారం 11న సాయంత్రి ముగియనుంది. ఈ క్రమంలో మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. దీంతో మద్యం ప్రియులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మరోవైపు వేసవికాలంలో బీర్ల కొరత ఏర్పడింది. చాలినన్ని బీర్లు దొరక్క మద్యం ప్రియులు అసంతృప్తి చెందుతున్నారు. ఎండలు పెరగడం, ఐపీఎల్, లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీర్లకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగిన సప్లై లేకపోవడంతో చాలా చోట్ల వైన్ షాపులలో నో స్టాక్? బోర్డులు పెడుతున్నారు. ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మద్యంప్రియులు కోరుతున్నారు. అయితే ఇదే అదనుగా చేసుకుని కొందరు కొన్ని చోట్ల అధిక ధరలకు అమ్ముతున్నారని వాపోతున్నారు.

## ఉత్తరాది రైతులు మోడీ మెడలు వంచారు

మొదటిపేజీ తరువాయి..

ముందుంచుతానని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి...చెప్పిన అబద్దాన్నే మోదీ మళ్లీ చెబుతున్నారని ఫైర్ అయ్యారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. బీజేపీ అభ్యర్థికి అహంకారం ఎక్కువని ఫైర్ అయ్యారు. రైతు కష్టమేమిటో జీవన్ రెడ్డికి తెలుసన్నారు. పోరాటపటిమ ఉన్నవాళ్లు ఆర్మూర్ రైతులని అన్నారు. 69 లక్షల మంది రైతులకు రైతుభరోసా ఇచ్చామని తెలిపారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. హరీశ్ రాజీనామాను జేబులో పెట్టుకోవాలని సిద్ధిపేటకు ఆయన పీడను వదిలిస్తానని చెప్పారు. నల్లా చట్టాలపై మోదీ మెడలు వంచిన చరిత్ర రైతులదని అన్నారు. కోడ్ ముగిసిన వెంటనే చక్కెర రైతులను ఆదుకుంటా మని చెప్పారు. కేసీఆర్ సవాళ్ల పైన నిలబడే వ్యక్తేనా అని ప్రశ్నించారు. అమరవీరుల స్థుపం కాడ కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని అన్నారు. ఆర్మూర్ కు మున్సిపల్ కార్యాలయానికి రూ, 16 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఒక్క అవకాశం జీవన్ రెడ్డికి ఇవ్వండని కోరారు. పసుపు బోర్డు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ప్రజల మధ్య ఉండే డాక్టర్ వంశీ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**- మండల కాంగ్రెస్ నాయకులు**

**కొత్తకోట, మే8(నమస్తే ఉదయం):** ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ కే అంకితమైన పాలమూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను కోరారు.

భారత్ జోడో , భారత్ న్యాయ యాత్రతో మారిన భారత ప్రజల నాడి ప్రతి రోజు ప్రజల మధ్యలో ఉండే మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి , కాబోయే భావి భారత ప్రధాని



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న ఆ పార్టీ నాయకులు

రాహుల్ గాంధీ చేతి గుర్తుకు ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి , నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి జిల్లా వంశీచందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతులపల్లి మేస్త్రి శీనన్న ఆధ్వర్యంలో కొత్తకోట మున్సిపాలిటీ 4వ వార్డు ఇన్చార్జ్ ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్న సాగర్, గంగు రంగారెడ్డి, మద్దిగట్ల శాంతి రెడ్డి, గోపి, కొత్తకోట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొద్దు నవీన్ కుమార్ రెడ్డి, వెంకటేష్, శ్రీకాంత్, బాలరాజు, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

**- తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఫహిమోద్దీన్ ఖురేషి**

**గండిపేట, మే8(నమస్తే ఉదయం):**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గం లోని పాత కొత్త క్యాడర్ సమన్వయంతో పనిచేసే భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఫహిమోద్దీన్ ఖురేషి పిలుపునిచ్చారు. బుధవారం లోక్ సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆ పార్టీ గండిపేట మండల కీలక నాయకుల సమావేశం కోకాపేటలోని పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి కార్యాలయంలో నిర్వహిం



చారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నికలు ఓటింగ్ శాతం పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి కాంగ్రెస్ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కలిసికట్టుగా ఏకతాటిపై నడిచి కాంగ్రెస్ విజయ పథకం ఎగరవేయాలని ఎంపీ రంజిత్ రెడ్డి కోణాలు. ఈ సమావేశంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ , ఓం ప్రకాష్ రెడ్డి, సాయి రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, విజయబాబు, దుర్గేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి, నరేశ్ , మైలారం శ్రీనివాస్, ప్రవల్లిక కిరణ్, కాంగ్రెస్ పార్టీ గండిపేట మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ , పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్

## కేసీఆర్ హయాంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేశారు

**- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్**

**కొత్తకోట, మే8(నమస్తే ఉదయం):**
కేసీఆర్ హయాంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేశారని వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్ అన్నారు. బుధవారం కొత్తకోట మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం కారు గుర్తుకే మన ఓటు వేయాలని హొటలను బి ఆర్ ఎస్ నాయకులు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వామన్ గౌడ్ మాట్లాడుతూ...
కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో రైతుబంధు, రుణమాఫీ, నిరంతరం కరెంట్ ఇచ్చేదన్నారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలు తలెత్తాయన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్నా రైతుల గురించి ఏనాడూ పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. అందుకే ప్రజలందరూ కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.
బ్యాలెట్ నమూనా లో క్రమసంఖ్య 3 పై కారుగుర్తు కు ఓటు వేయాలని కోరారు.
చర్లపల్లి గ్రామ ప్రజలు అభివృద్ధి చేసింది గ్రామాన్ని కెసిఆర్ , ఆల వెంకటేశ్వర్ రెడ్డి లని ప్రజలు స్వచ్ఛందంగా మనసు విప్పి మాట్లాడారన్నారు.
ఈ ప్రచార కార్యక్రమంలో కొత్తకోట మండల ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్,
సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్, నాయకులు బ్రహ్మయ్య , కవీందర్ రెడ్డి ,వినోద్ కుమార్ రెడ్డి ,నరసింహ గౌడ్, బాలకృష్ణ ,శరవంద, లక్ష్మారెడ్డి ,శ్రీనివాసులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మరో మారు మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

**మల్కాజిగిరిలో ఈటెల రాజేందర్ గెలుపే ఖాయం: మాధవరం కాంతారావు**

**కూకట్‌పల్లి,మే 8 (నమస్తే ఉదయం):**
మరోసారి మోది ప్రభుత్వాన్ని దేశప్రజలు ఆకాంక్షిస్తున్నారని కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా ప్రాంతంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో విడత ఇంటింటి బిజెపి ప్రచారానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ




శ్రేణులతో కలిసి పాదయాత్రతో ఇంటింటికీ బిజెపి మానిఫెస్టోతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు వారు వివరించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన ప్రజలు మూడోసారి మోది నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, గతంలో మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుండి ఎంపిగా గెలుపొందిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు ప్రజలకు గాడిద గుడ్డు చేతిలో పెట్టాడని ఎద్దేవా చేశారు. ప్రచారంలో ఈటెల రాజేందర్ కి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక ఆయనపై ఫేక్ వీడియోలను చేయడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కుటిల బుద్ధిని తెలియజేస్తోందని, నిజాయితీ, మంచితనం, సేవా గుణం కలిగిన మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, అబ్ కీ బార్ 400 సౌ పార్ నినాదం సాకారం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు రాజేశ్వరరావు, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, సీనియర్ నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి...సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి: నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్

**ఆడబిడ్డగా మన ముందుకు వచ్చిన సునీతమ్మను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలి: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

**కూకట్‌పల్లి,మే 8 (నమస్తే ఉదయం):**
కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్, బేగంపేట డివిజన్ ల లోని పలు కాలనీల్లో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గత పదిహేను ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ రాజకీయాల్లో ఉన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... ఆడబిడ్డగా మన ముందుకు వచ్చిన సునీతమ్మను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని, మల్కాజ్ గిరి



మల్కాజిగిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని సన్మానిస్తున్న స్థానికులు

అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు రాధా, సీనియర్ నాయకులు రమేష్, టోచర్, భరత్, అరుణ్, బాలకృష్ణ, నర్సింగ్ రావు, పర్వేజ్, జిబ్రన్, సుధాకర్, షేక్ గౌస్, విశాల్, చిటుకోరి కృష్ణ, అబ్దుల్ బాకీ, మహేందర్, అనిల్, శేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశ సమగ్రాభివృద్ధి

**రాజేంద్రనగర్ ఎన్నికల కోఆర్డినేటర్ పలుకు చెరువు మహేష్**

**కాంగ్రెస్ హయాంలోనే అట్టడుగు వర్గాలకు న్యాయం**

**రాజేంద్రనగర్,మే08 (నమస్తే ఉదయం):**
దేశ ఐక్యత,సమగ్రాభివృది కాంగ్రెస్‌తోనే సాధ్యమని, పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని రాజేంద్రనగర్ డివిజన్ కో ఆర్డినేటర్ పలుగు చెరువు మహేష్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాజేంద్రనగర్ డివిజన్ లోని ఉప్పర్ పల్లి, యాదవరెడ్డినగర్,గాంధీ నగర్,శాంతి నగర్ లలో ఓటర్ స్లిప్ లు గడపగడపకు అందజేశారు.ఓటర్లను మమేకం కలుస్తూ బ్యాలెట్ నమూనా చూపుతూ క్రమ సంఖ్యా నంబర్ 3 చేతి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరించారు.ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలుగు చెరువు మహేష్ మాట్లాడుతూ...



పాస్టర్ విజయ భూషణ్‌ను కలిసి కాంగ్రెస్‌కు ఓటు వేయమని కోరుతున్న ఎన్నికల డివిజన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ పలుగు చెరువు మహేష్

కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ఇప్పటికే నాలుగు అమలు చేయడం జరిగిందని,మిగిలిన హామీలను పక్కా అమలు చేస్తుందని వెల్లడించారు.క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పలుగుచెరువు మహేష్ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గృహలక్ష్మి కింద 2500, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన అన్నారు.


చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాల న్నారు.మోడీ ప్రభుత్వం నుంచి ప్రజలు విముక్తి కోరుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పిం చాలని కోరారు.పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందని, సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు.
కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, సంక్షేమమనే మాటే మరిచారని ఆరోపించారు.
కాంగ్రెస్ పార్టీ దేశంలోనూ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుతున్నారన్నారు.మూడు లక్షల మెజార్టీతో పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకుందామని అన్నారు.
ఈ కార్యక్ర మంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్, మహేందర్, విశాల్,అరుణ్ బాబు, మహేష్, సురేష్, రాజ్ కుమార్,కిరణ్ సాయి, రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

**- దేవరకద్ర అసెంబ్లీ బిజెపి ప్రభరి బోసుపల్లి ప్రతాప్**

**బిజెపికి ప్రజలు బ్రహ్మరథం: నియోజకవర్గ ఇన్చార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి**

**కొత్తకోట, మే8(నమస్తే ఉదయం):**
పాలమూరు ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని దేవరకద్ర అసెంబ్లీ బిజెపి ప్రబరి బోసు పల్లి ప్రతాప్ అన్నారు. బుధవారం కొత్తకోట మండలంలోని రాణి పేటలో అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంరాణి పేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి ,దేవరకద్ర అసెంబ్లీ బి జె పి ప్రబారి బోసు పల్లి ప్రతాప్, కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ... మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికార కాంగ్రెస్ పార్టీ



ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు, 67 వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికల తర్వాత ఆ గ్యారంటీలకు గ్యారంటీ ఉండదు.తాము అధికారంలోకి వచ్చాక ఏకమొత్తంలో రూ.2 లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని, ఎవరూ బ్యాంకు రుణాలు చెల్లించవద్దని ఎన్నికల ప్రచారంలో రైతులను నమ్మించారు. రేవంత్ రెడ్డి మరో అడుగు ముందుకేసి 2023 డిసెంబర్ 9న మేడమ్ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రుణమాఫీని ప్రకటిస్తానని చెప్పారు.
ఇప్పుడు 2024 ఆగస్టు 15 నాటికి రుణాలు మాఫీ చేస్తానని చెబుతున్నారు. ప్రజలను నమ్మించేందుకు తెలంగాణలోని అన్ని దేవుళ్ల, దేవతల పేర్లపై ప్రమాణం చేస్తున్నారనీ విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి , కొత్తకోట పట్టణ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మాధవరెడ్డి దాబా శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్,శివ అరుణ్, పవన్, రాణి పేట గ్రామ నాయకులు షాబుద్దీన్, జంపన్న, మహమ్మద్ పాషా, రాజ వర్ధన్ రెడ్డి,ఎర్ర నాగన్న, బండలయ్య, జగన్నాథ్ రెడ్డి, కృష్ణ, యాది, శ్రీశైలం బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, మండల పదాధికారులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చూపు... కాంగ్రెస్ వైపు : సరికొండ వెంకటేష్

**రంజిత్‌రెడ్డి విజయానికి కృషి చేస్తాం**

**రాజేంద్రనగర్,మే08(నమస్తే ఉదయం):**
కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా కాంగ్రెస్ గెలుపునకు కృషి చేద్దామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్ అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలార్ దేవులపల్లి డివిజన్ పాత ఉడంగడ్డ హనుమాన్ దేవాలయం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని బలపరచాలని సరికొండ వెంకటేష్ ప్రజలకు సూచించారు.చేవెళ్ల గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే దిశగా కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు తథ్యమని,భారీ మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



డాక్టర్ రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మరెన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.
బిజెపి,బీఆర్ఎస్ పార్టీల ప్రజావ్యతిరేక విధానాలు,మభ్యపెట్టే మాటలను ప్రజలు నమ్మరాదన్నారు.ఏ బస్తీకి వెళ్లినా మంచి స్పందన వస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు,అమలు చేసిన హామీలు వివరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని,కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే అమలుచేసి తీరుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని సరికొండ వెంకటేష్ విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో ఘన విజయం సాధించి కేంద్రంలో అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో మైలార్ దేవులపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనంజయ్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆడికే అర్జున్,సానేం జీవన్ గౌడ్,రవి ముదిరాజ్ ,మనోజ్,పునీత్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి: బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పొరెడ్డి ధర్మారెడ్డి

**బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి..**

**కారు గుర్తుకు ఓటు వేయండి మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వానికి మద్దతు ఇవ్వండి**

**రాజేంద్రనగర్,మే08(నమస్తే ఉదయం):**
పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.గురువారం ప్రచారంలో భాగంగా ఎర్రబోడ బస్తీలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్,బిజెపి పార్టీల వైఫల్యాలను ఎత్తుచూపుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...అన్ని అవకాశాలు ఇచ్చిన పార్టీని మోసం చేసి స్వప్రయోజనం కోసం కాంగ్రెస్‌లో చేరిన అభ్యర్థిని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్, భాజపాలపై ప్రజలకు నమ్మకం లేదన్నారు.రాష్ట్రంలో పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఓటు వేయాలని సూచించారు.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు మాసాల్లోనే ఉమ్మడి రాష్ట్రంలోని పరిస్థితులను తీసుకొచ్చిందన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బండ్ల నరేందర్,సయ్యద్ జామిల్,పట్టం నరేష్,కావలి గూడం గిరిబాబు, శ్రీవర్ధనరెడ్డి,సుజాత,జాబిన్,సత్య, శివకృష్ణ,శ్రీనివాస్, సందీప్ రెడ్డి,సాయికిరణ్,అశ్వక్, నరేష్,చందు, రామ్ ప్రకాష్ గౌడ్,అకిరా నందన్, శ్రీకాంత్ రెడ్డి,లక్ష్మణ్, ఆనంద్ గౌడ్, రంజన్, తపోజిల్,తనీష్ గౌడ్, మంజుల, వసంత, అండాలు, రజియా,సుల్తానా,బి.రాజేష్ కుమార్,రాంబాబు,నరేష్ యాదవ్, మహేందర్,నరేష్ యాదవ్,సాయికిరణ్,బంటి, ప్రమోద్, రాఘవేంద్ర, సతీష్ ఆదిత్య, కృష్ణ, అల్లిశేఖర్, రవి, బాలు, దినేష్ ,పోచయ్య, శ్రీకాంత్, శివ గౌడ్,రాజేష్ చంద్రకళ, జనార్ధన్, ఇద్రిస్, సుల్తానా, ఆదిత్య,యాదగిరి,ప్రసాద్,రమేష్,చందు,శివ గౌడ్,శాంతికుమార్, అఖిల్,వంశీ,పింటూ,నరసింహ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి

## మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానించిన ఈటెల క్షమాపణ చెప్పాలి

**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్‌పల్లి,మే 8 (నమస్తే ఉదయం):** మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఓటర్లను అవమాన పరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని కూకట్‌పల్లి మున్సిపాలిటీ నియోజక వర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సేవలందించారు అసలు నిజంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్ 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు, 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చావా..? నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు. రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు, నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు, కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా రాజేందర్, కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు.

### నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది రాజేందర్ అప్పుడే మర్చిపోయావా?

హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ..ఈటలకు పదవి, పరపతి తప్ప..తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు..రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు..మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప..మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## హస్తం గుర్తుకే ఓటేద్దాం..కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..**

**కూకట్‌పల్లి,మే 8 (నమస్తే ఉదయం):** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా




కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్ గౌడ్, టి.నరసింగరావు, భాస్కర్, ప్రదీప్ రెడ్డి, యాదగిరి, సంతోష్ బిరాదర్, రఘు, ఖదీర్ పాషా, మనోహర్ రెడ్డి, జైహింద్, రెడ్డి, సోమయ్య, ప్రసాద్, రామ్ రెడ్డి, సత్యనారాయణ, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకరాళ్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలు ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుతున్నారు

**- బిజెపి సీనియర్ నాయకులు టి అంజన్ కుమార్**

**రాజేంద్రనగర్, మే8(నమస్తే ఉదయం):** దేశ ప్రజలు ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారని దేశం యావత్తు బిజెపి పట్ల ఎంతో విశ్వాసంతో మరోసారి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి సీనియర్ నాయకులు టి అంజన్ కుమార్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ గిరిజన మోర్చా అధ్యక్షుడు కేతావత్ ప్రకాష్ నాయక్ అద్యక్షతన రాజేంద్రనగర్ గిరిజన మోర్చ




ప్రధాన కార్యదర్శి కార్యదర్శిగా బుద్వేల్ గ్రామానికి చెందిన కేతావత్ సిద్దు నాయక్, రాజేంద్రనగర్ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడిగా ఉప్పర్‌పల్లి కి చందిన కేతావత్ శివ కుమార్ నాయక్ ని నియమితులయ్యారు.

ఈ కార్యక్రమంలో ముక్య అతిథి గా రాష్ట్ర కార్యవర్గ సబ్యులు టి . అంజన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేసే చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచే విధంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ మాట్లాడుతూ... బూత్ స్థాయి పార్టీ ప్రతినిధులు బాధ్యతా యుతంగా పనిచేసే కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా బిజెపి పట్ల ప్రజలు స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు జి బాబు రావు ,జిల్లా కార్యవర్గ సబ్యులు ఎం.శ్రీనివాస్ గౌడ్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ,బి జె పి కార్యకర్తలు పాల్గొన్నారు .

# చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా వేస్తాం...

**- ఆ పార్టీ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి**




**రాజేంద్రనగర్, మే 8(నమస్తే ఉదయం):** చేవెళ్ల ఎంపీ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి గడ్డపై భారత్ రాష్ట్ర సమితి జెండా ఎగరడం ఖాయమని రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లిలో ఇంటింటికి పార్టీ సీనియర్ నాయకులు పి జీవన్దాస్, మాధూరి ప్రభాకర్ రెడ్డిలతో కలిసి ఇంటింటికి ఓటర్లను కలుసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరాయని దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు మరోసారి జరగని ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ఐదు నెలల కాంగ్రెస్ పాలన పట్ల ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోసారి కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి ఆరు గ్యారెంటీలు అమలు కోసం తీవ్ర ఒత్తిడి చేయడానికి కేసీఆర్ పోరాటం చేయటం ఖాయమన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి మూడు పూవులు ఆరు కాయలుగా విరజల్లుతోందని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడిగా పేరు ఉందని అందుకోసం ప్రకాష్ గౌడ్ నాయకత్వాన్ని మరోసారి బలపరుస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రజలను ఒప్పిస్తామన్నారు.

ప్రజా ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు డి రమేష్, పి మోహన్ రావు, స్వప్న గౌడ్, దేవేందర్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బాబు, సామల సత్యనారాయణ, వినోద్ గౌడ్ ,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా భారీ మెజార్టీతో గెలుపు ఖాయం: వనితా రెడ్డి

**రాజేంద్రనగర్, మే 8(నమస్తే ఉదయం):** ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు మూడోసారి కోరుకుంటున్నారని దీనితో చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితా రెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్ 205 ప్రాంతాలైన న్యూ ఫ్రెండ్స్ కాలనీ, సిరిమల్లె నగర్ కాలనీలలో మహిళా కార్యకర్తలతో వనితారెడ్డి ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వనిత రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలోని ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పది ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని, పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు తో ప్రజలు ఎంతో సంతృప్తి చెందుతున్నారన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మూడోసారి కోరుకుంటూ కమలం గుర్తుకు ఓటు వేస్తామని ఓటర్లు స్పష్టంగా వెల్లడిస్తున్నారన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి



మహిళకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థి స్తున్న వనితా రెడ్డి

## ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

**అత్తాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీరామ్ రెడ్డి**

**చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి విజయం తథ్యం**

**రాజేంద్రనగర్,మే 08(నమస్తే ఉదయం):** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అత్తాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి అన్నారు.బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అత్తాపూర్ డివిజన్ హుడా కాలనీ,శివాజీ నగర్ కాలనీ బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఈ ఎన్నికల్లో కెసిఆర్ బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వనం శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఉద్దెర మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యంకాని హామీలను గుప్పించి రాష్ట్రంలో అధికారంలోకి నెట్టిందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్,బిజెపి పార్టీలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లోకాంగ్రెస్,బిజెపిలకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.బిఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని,ప్రజలంతా బీఆర్ఎస్‌కు మద్దతుగా ఉన్నారన్నారు.మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



అత్తాపూర్ డివిజన్లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీ రామ్ రెడ్డి

## కొత్తకోట కేంద్రంలో ముస్లిం మైనారిటీల ప్రాంతంలో పార్టీ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం

**అబద్దాల బీఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మకండి**

**కొత్తకోట, మే8(నమస్తే ఉదయం):** పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, పదేళ్లు రాష్ట్రంలో పాలనలో ఉన్న పార్టీలు కేవలం అబద్ధపు హామీలతో పబ్బం గడుపుకున్నారే తప్ప నిరుపేదల అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఇలాంటి అబద్ధపు పార్టీలను ఎవరు కూడా నమ్మకూడదని వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షలు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలోని వేమల శ్రీనివాస్ రెడ్డి లు ముస్లిం మైనారిటీ ఏరియాలో 13,15 వార్డులలో ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంపు, 500 లకే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, లాంటి పథకాలను అమలు అమలు చేశామన్నారు.రైతు భరోసా పంట సహాయం తో పాటు ఆగస్టు 15 నాటికి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఖచ్చితంగా అమలవుతోందన్నారు.

ఎంపీ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతామన్నారు. రానున్న ఐదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధి కారంలో ఉంటుందని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి ఎం ఆర్ ప్రతి నిరుపేద కుటుంబానికి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

12% రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేసిన పార్టీలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతిపా దించిన ఎంపీ అభ్యర్థి చల్లావంశిచంద్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి ముజీబ్, ఎండి తయాబ్, శంకర్ యాదవ్, టైలర్ గఫార్, ఎండి మతిన్, భాస్కర్ రెడ్డి, కొట్టం శివకుమార్ రెడ్డి,బాబా, కైసార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.